PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 57 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు ఆదివారం 31 మే 2026 వెల -3 పేజీలు -8

## విశాఖకు రూ. 1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరయ్యాయి: శ్రీభరత్

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నగరానికి ప్రాజెక్టులు మంజూరయ్యాయన్న శ్రీభరత్
మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తామని వెల్లడి
గత ప్రభుత్వ హయాంలో పనులు నిలిచిపోయాయని విమర్శ

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించేందుకు 'దిశ' సమావేశం ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోందని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అన్నారు. విశాఖలో నిర్వహించిన దిశ సమావేశంలో 33 విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు.

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు

అత్యుత్తమమైన సేవలు,
ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.

జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్




నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ

**మా ప్రత్యేకతలు**

- అత్యవసర & క్రిటికల్ కేర్
- ప్రమాద సేవలు
- ప్రసూతి & గైనకాలజీ
- ఆర్థోపెడిక్స్
- జాయింట్ రీప్లేస్‌మెంట్స్
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
- పిల్లల వైద్యం & శిశు సంరక్షణ
- న్యూరాలజీ
- న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ
- పల్మనాలజీ
- యూరాలజీ
- డెర్మటాలజీ
- సైకియాట్రీ
- ఫిజియోథెరపీ

Design: gksg.com

అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్

+91 85230 89599 +91 86889 09384

www.jaitrahospitals.com • info@jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

# అమరావతి అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ పై సీఎం చంద్రబాబు ఫోకస్

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 61వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం
భవిష్యత్ ప్రణాళికలపై చర్చ.. మొత్తం 18 ప్రతిపాదనలకు ఆమోదం
హైకోర్టు భవనాల వద్ద రూ.547 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన
అమరావతికి సొంత అగ్నిమాపక విభాగం, బిల్డింగ్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
9 జిల్లాలను కలుపుతూ అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి ప్రణాళిక

అమరావతి

అమరావతి రాజధాని నిర్మాణ పనుల్లో వేగం పెంచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శనివారం ఆయన అధ్యక్షతన జరిగిన 61వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో 18 కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాజధానిలో పటిష్టమైన అర్బన్ మొబిలిటీ ప్లానింగ్ ఉండాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో భాగంగా, హైకోర్టు భవనాలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.547.07 కోట్లు కేటాయించడానికి అథారిటీ ఆమోదం తెలిపింది. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు పీపీపీ పద్ధతిలో జెయింట్ అబ్జర్వేషన్ వీల్ నిర్మాణానికి, భవన నిర్మాణ వివాదాల సత్వర పరిష్కారానికి ప్రత్యేక బిల్డింగ్ ట్రైబ్యునల్ ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పాటు, అమరావతిలో సమర్థవంతమైన అగ్నిమాపక నియంత్రణ కోసం సీఆర్డీఏకు సొంత ఫైర్ వింగ్ ఏర్పాటు చేసుకునేందుకు అంగీకరించారు.



ఏలూరు నుంచి ప్రకాశం వరకు 9 జిల్లాలకు విస్తరించే అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కూడా అంగీకారం తెలిపారు. రాజధానిలోని అన్ని భవనాలకు సెంట్రల్ కూలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, ప్రతి టౌన్‌షిప్‌లో ఆర్థిక కార్యకలాపాలు ఉండేలా చూడాలని సీఎం సూచించారు.

# పల్నాడు జిల్లా, కొండవీడులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటు సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## గోదావరి పుష్కరాల నేపథ్యంలో చెత్త, కాలుష్య నిర్వహణలో నిపుణుల సూచనలు ఉపయోగించుకుంటాం



పుష్కరాలతో సంబంధం ఉన్న 268 పంచాయతీల్లో ప్రత్యేక వర్క్ షాపులు
చెత్తను ఇంధన ప్రత్యామ్నాయాలకు వినియోగించుకోవాలి
గ్రామాల నుంచి నగరాల వరకు చెత్తను వేరు చేసే ప్రక్రియ మారాలి
డంపింగ్ యార్డులు లేని రాష్ట్రంగా ఏపీ రూపుదిద్దుకోవాలి
ఇండోర్ నగరంలో చెత్త సేకరణ ఆదర్శం

3లో

# గ్యాస్ సిలిండర్ నుంచి క్రెడిట్ కార్డుల వరకు.. జూన్ 1 నుంచి కీలక మార్పులు!

జూన్ 1 నుంచి మారనున్న పలు ఆర్థిక నియమాలు
ఎల్పీజీ సిలిండర్ల ధరలను సమీక్షించనున్న ఆయిల్ కంపెనీలు
క్రెడిట్ కార్డుల రివార్డులు, ఛార్జీలలో మార్పులు
జూన్ 14తో ముగియనున్న ఉచిత ఆధార్ అప్‌డేట్ గడువు
ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించే అవకాశం



ఢిల్లీ

3లో

# తెలంగాణ ఎడ్‌సెట్ 2026 ఫలితాలు విడుదల

96.95 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత
బానోత్ అజిత్ సాయికి మొదటి ర్యాంకు
అధికారిక వెబ్‌సైట్‌లో ర్యాంక్ కార్డులు




తెలంగాణ

తెలంగాణలో బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్–2026 ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి ఈ ఫలితాలను వెల్లడించారు. ఈ పరీక్షలో మొత్తం 96.95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వారు

3 లో

# ఏపీ లిక్కర్ కేసు: ప్రణయ్ ప్రకాశ్ విలాసాలు, నగదు కట్టల గుట్టు విప్పిన సిట్ ఛార్జిషీట్!

ప్రణయ్ ప్రకాశ్ ఆర్థిక లావాదేవీలను ఏసీబీ కోర్టుకు సమర్పించిన సిట్
డిస్టిలరీల నుంచి వందల కోట్ల వసూళ్లు
దేశ విదేశాల్లోని అత్యంత ఖరీదైన హోటళ్లలో బస

ఏపీ

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్




దర్యాప్తులో అత్యంత కీలకమైన మైలురాయి నమోదైంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక

3 లో

# డీఎస్సీ అత్యంత పారదర్శకం..

## అక్రమాలకు ఆస్కారమే లేదు: ఏపీ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్

డీఎస్సీ నియామక ప్రక్రియపై పూర్తి స్పష్టతనిచ్చిన ఏపీ ప్రభుత్వం
అక్రమాలకు తావులేని టీసీఎస్ ఐయాన్ ప్లాట్‌ఫామ్‌పైనే పరీక్షలు నిర్వహించామని వెల్లడి
మానవ ప్రమేయానికి ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని వివరణ
ఫలితాల జాబితాలు వెబ్‌సైట్ నుంచి తొలగించలేదని అపోహలను ఖండించిన విద్యాశాఖ కార్యదర్శి
ప్రతి దశనూ అత్యంత పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేసిన కోన శశిధర్

అమరావతి



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియపై వస్తున్న అపోహలు, ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో స్పష్టతనిచ్చింది. ఈ మొత్తం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పటిష్టమైన భద్రతా ప్రమాణాలతో జరిగిందని, అక్రమాలకు, అవకతవకలకు ఎలాంటి ఆస్కారం లేదని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణ నుంచి ఫలితాల వెల్లడి వరకు అనుసరించిన విధానాలను వివరంగా వెల్లడించారు.

అక్రమాలకు తావులేని టీసీఎస్ ఐయాన్ ప్లాట్‌ఫామ్

డీఎస్సీ పరీక్షలను దేశంలో అత్యంత విశ్వసనీయమైన టీసీఎస్ ఐయాన్ ప్లాట్‌ఫామ్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానంలో (సీబీటీ) నిర్వహించామని శశిధర్ తెలిపారు. ఈ ప్లాట్‌ఫామ్‌లోనే ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌టీఏ, ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్‌తో పాటు పలు రాష్ట్రాల హైకోర్టులు కూడా నియామక పరీక్షలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేశారు.

ఈ విధానంలో ప్రశ్నపత్రాలు 256–బిట్ ఎన్‌క్రిప్షన్ పద్ధతిలో పరీక్షా కేంద్రాలకు వెళతాయని, ప్రతి అభ్యర్థికి ప్రశ్నలు జంబుల్డ్ పద్ధతిలో వేర్వేరుగా వస్తాయని వివరించారు. దీనివల్ల మానవ ప్రమేయానికి గానీ, మ్యానిపులేట్

3లో

# భర్తతో కలిసి భారత్‌కు వచ్చిన ట్రంప్ కుమార్తె

భర్తతో కలిసి భారత్‌కు వచ్చిన డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ
ప్రత్యేక విమానంలో ఆగ్రాకు చేరిక
నేడు తాజ్‌మహల్ సందర్శించనున్న దంపతులు
ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన అని తెలిపిన అధికారులు
ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించిన టిఫనీ



ఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ ట్రంప్, ఆమె భర్త మైఖేల్ బౌలోస్ భారత్‌లో పర్యటిస్తున్నారు. తమ వ్యక్తిగత పర్యటనలో భాగంగా ఈ దంపతులు నేడు ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా నగరానికి చేరుకున్నారు. ప్రత్యేక చార్టర్డ్ విమానంలో ఆగ్రాకు వచ్చిన వీరు, రేపు ఉదయం ప్రపంచ ప్రఖ్యాత కట్టడం తాజ్‌మహల్‌ను సందర్శించనున్నారు.

వారి పర్యటన వ్యక్తిగతమైనదే అయినప్పటికీ, స్థానిక అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తాజ్‌మహల్ సందర్శన తర్వాత ఈ జంట రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. అయితే, వారి పర్యటన వల్ల సాధారణ పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

భారత పర్యటనలో భాగంగా టిఫనీ ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించారు. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. 'అక్షరధామ్ ఆలయ సందర్శన అద్భుతంగా ఉంది' అని ఆమె పేర్కొన్నారు.

టిఫనీ ట్రంప్.. డొనాల్డ్ ట్రంప్, నటి మార్లా మేపుల్స్ కుమార్తె. ఆమె 2022లో వ్యాపారవేత్త అయిన మైఖేల్ బౌలోస్‌ను వివాహం చేసుకున్నారు. ఈ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమైనదని, దీనిలో ఎలాంటి అధికారిక, దౌత్యపరమైన కార్యక్రమాలు లేవని అధికారులు స్పష్టం చేశారు. ప్రపంచంలోని ప్రముఖులు, దేశాధినేతలు తరచూ సందర్శించే తాజ్‌మహల్, ఆగ్రా పర్యాటకానికి కేంద్రంగా నిలుస్తోంది.

# ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు: మంత్రి కందుల దుర్గేష్!

మే 31 నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని నిర్ణయం
సాగునీటికి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామన్న దుర్గేష్
నాట్లు వేసుకునేందుకు రైతులు సిద్ధం కావాలని సూచన

ధవళేశ్వరం



ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

3 లో

# పల్నాడు జిల్లా, కొండవీడులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటు సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

పల్నాడు జిల్లా, కొండవీడు

'చెత్త నుంచి సంపద సృష్టించే మార్గాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చెత్త ద్వారా విద్యుత్తు తయారీ అనేది ఇంధన మార్గాలకు ప్రత్యమ్నాయంగా, పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది. ఒక క్రమపద్ధతిలో చెత్తను సేకరిస్తే, దాని వినియోగం ద్వారా అద్భుతాలు చేయవచ్చ'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. పల్నాడు జిల్లా కొండవీడులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటును శనివారం శ్రీ పవన్ కళ్యాణ్ గారు సందర్శించారు. చెత్త నుంచి విద్యుత్తు తయారీ ప్రక్రియను ఆసాంతం పరిశీలించి, వివరాలను తెలుసుకున్నారు. చెత్తను ఎలా వేరు చేస్తారు.. దాన్ని ప్లాంట్లో ఎలా శుద్ధి చేస్తారు..? దేనికి ఉపయోగిస్తారనే విషయాలను ప్లాంటు అధికారులు వివరించారు. ముఖ్యంగా చెత్తను బాయిలర్లలో మండించడం ద్వారా విద్యుత్తు తయారీ ఎలా జరుగుతుందో, చివరికి బూడిదను ఇటుకల తయారీకి ఎలా వినియోగించుకోవచ్చో అధికారులు క్షుణ్నంగా శ్రీ పవన్ కళ్యాణ్ కి తెలిపారు. ఈ సందర్భంగా ప్లాంటు పరిశీలన తర్వాత పూర్తి వివరాలను, ఆంధ్రప్రదేశ్ కు చెత్త సేకరణ విషయంలో ఉన్న అవకాశాలను జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంటు ఆపరేషన్స్ హెడ్ శ్రీఎం.వి.చారి- శ్రీ పవన్ కళ్యాణ్ కి వివరించారు. ఆయన దీనిపై ప్రత్యేకంగా ఓ నివేదిక తయారు చేశానని చెప్పడంతో పూర్తి ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రత్యేక సమయాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు కేటాయించారు. ఈ సందర్భంగా ప్లాంటు మొత్తం తిరుగుతూ కీలక అంశాలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడూతూ "రాష్ట్రంలో రోజువారీగా 7,200 టన్నుల పొడి చెత్త ఉత్పత్తి అవుతోంది. కొండవీడు జిందాల్ ప్లాంటు సామర్థ్యం రోజువారీ 1,400 టన్నుల పొడి చెత్తను ప్రాసెస్ చేసి, సగటున 20 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగలదు. దాన్ని రాష్ట్ర విద్యుత్ గ్రిడ్ తో అనుసంధానం చేసి, రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చగలదు. విశాఖపట్నంలోనూ జిందాల్ ప్లాంటు ఉత్తరాంధ్ర రీజియన్ చెత్తను సేకరించి 15 మెగావాట్లు విద్యుత్తు ఉత్పాదన చేస్తోంది. ఈ తరహా ప్లాంట్లు రాష్ట్రంలో త్వరలో మరో 6 ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిలో కాకినాడలో ఇప్పటికే పనులు మొదలు కాగా, నెల్లూరు, కడప కర్నూలు, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో కూడా త్వరలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది.

బయో మిథలైజేషన్ ప్లాంట్ల నుంచి బయో గ్యాస్ కూడా ఉత్తత్తి చేయవచ్చు. పూలు, పండ్లు, కూరగాయాలు, ఆహార వ్యర్థాలను ఉపయోగించి, క్రమపద్ధతిలో వేరు చేసి దాని ద్వారా గ్యాస్ ఉత్తత్పి చేయవచ్చు. అయితే చెత్త సేకరణ అనేది, దానిని వేరు చేయడం అనే దానిపై కసరత్తు జరగాలి. చెత్తను వేరు చేయడం, వివిధ మార్గాల్లో ఉ పయోగించుకోవడం ప్రధానం. ప్రజల్లో దీనిపై అవగాహన రావాలి.

– కాలుష్యరహిత పుష్కరాలు

గోదావరి పుష్కరాలను కాలుష్యరహితంగా నిర్వహించాలనే పట్టుదలతో కూటమి ప్రభుత్వం ఉంది. గోదావరి నదిలో కలుస్తున్న వ్యర్థాలను పూర్తిస్థాయిలో అరికట్టేలా చిత్తశుద్ధితో ప్రణాళికను అమలు చేయాలని భావిస్తున్నాం. ముఖ్యంగా చెత్త నిర్వహణను పక్కాగా చేసేందుకు జిందాల్ అనుసరిస్తున్న విధానాన్ని అమలు చేస్తాం. గోదావరి పుష్కరాలకు సంబంధించి 268 పంచాయతీలు ప్రత్యక్షంగా భాగస్వామ్యం అవుతాయి. ఈ పంచాయతీల్లో చెత్త నిర్వహణ అనేది చాలా కీలకం. నదిలోకి వ్యర్థాలను విడుదల చేయకుండా, నదిని అందంగా, కాలుష్య రహితంగా తీర్చిదిద్దడం మీద పంచాయతీల అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం.

సింగపూర్ లో వినియోగించే విద్యుత్తులో 2.8 శాతం చెత్త నుంచి ఉత్తత్పి అయ్యేది ఉంటుంది. ఇక్కడ చెత్త సేకరణ విధానం విభిన్నంగా ఉంటుంది. ప్రణాళిక ప్రకారం చెత్తను సేకరించడం, దాన్ని నిల్వ చేయడం, వినియోగించుకోవడం కొత్త పంథాలో ఉంటాయి. సింగపూర్ టాంజాంగ్ టెర్మినల్ లో చెత్తను వేరు చేసే ప్రక్రియ చాలా పద్ధతిగా జరుగుతుంది. అలాంటిది విశాఖపట్నం పోర్టులో కూడా మొదలుపెట్టేలా ఆలోచిస్తాం. ముఖ్యంగా సింగపూర్ 90 శాతం చెత్తను కాల్చి, దాని ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల ఆ దేశం ఇటు పరిశుభ్రంగానూ, అటు చెత్త ద్వారా విద్యుత్తు ఉత్పత్తిలో అగ్రభాగంలోనూ కొనసాగుతోంది.

– ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి

దేశంలో మధ్యప్రదేశ్ లోని ఇండోర్ నగరపాలక సంస్థ చెత్త సేకరణ విధానం ఆదర్శం. చెత్తను ప్రజల దగ్గర నుంచి సేకరించి, వినియోగం వరకు స్ఫూర్తిగా నిలుస్తోంది. స్వచ్ఛభారత్ అవార్డులను వరుసగా గెలుచుకుంది. ఇండోర్ వేస్ట్ మేనేజ్మెంట్ మోడల్ రాష్ట్రంలోని అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు ఆదర్శం కావాలి. దీనికి ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలి.

రాష్ట్రాన్ని డంపింగ్ యార్డు రహితంగా తీర్చిదిద్దాలంటే వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు మరిన్ని అవసరం. ప్రతి 100 కిలోమీటర్లకు ఒక ప్లాంటు ఉండటం ద్వారా ఆయా నగరపాలక, మున్సిపాలిటీల చెత్తతో పాటు చుట్టుపక్కలున్న గ్రామ పంచాయతీల ద్వారా సేకరించే చెత్తను కూడా సులభంగా సేకరించే వీలుంటుంది. ఫలితంగా దాని ద్వారా విద్యుత్తు ఉత్పత్తితో పాటు వివిధ రకాలైన ఇతర అవసరాలు తీరుతాయి. చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి తయారీ ప్లాంట్లలో ఒక మెగావాట్ విద్యుత్తు తయారీ కి అవసరం అయ్యే ప్లాంటు నిర్మాణానికి రూ.25 కోట్లు మేర ఖర్చు అవుతుంది. అలాగే ఒక మెగావాట్ విద్యుత్తు తయారీకి సగటున 2.5 టన్నుల చెత్త అవసరం అవుతుంది. ఒక మెగావాట్ విద్యుత్తు తయారీకి 4.5 టన్నుల స్టీమ్ అవసరం అవుతుంది. ఈ ప్లాంట్ల ఏర్పాటుతో స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి.

– అవగాహన విస్తృతం చేయాలి

పంచాయతీల్లో చెత్త నిర్వహణకు సంబంధించి క్లస్టర్ల వారీగా అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలి. ప్లాంట్లకు చెత్త ఎలా అవసరం అవుతుంది..? దాన్ని ఎలా వేరు చేయాలి..? సేకరించిన చెత్త ద్వారా పంచాయతీలు ఆదాయం ఎలా పొందవచ్చనే అంశాలను, డంపింగ్ యార్డ్ లు లేని పంచాయతీలను సాకారం చేసేందుకు వర్క్ షాపులను నిర్వహించేలా చూడాలి' అని స్పష్టం చేశారు.

# గ్యాస్ సిలిండర్ నుంచి క్రెడిట్ కార్డుల వరకు.. జూన్ 1 నుంచి కీలక మార్పులు!

జూన్ 1 నుంచి దేశవ్యాప్తంగా పలు కీలక ఆర్థిక నిబంధనలు మారబోతున్నాయి. ఎల్పీజీ సిలిండర్ ధరల నుంచి క్రెడిట్ కార్డులు, ఆధార్ అప్‌డేట్ వరకు అనేక అంశాల్లో కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులు నేరుగా సామాన్యుల నెలవారీ బడ్జెట్‌పై ప్రభావం చూపనున్నాయి.

ప్రతి నెలా మాదిరిగానే, ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీలు జూన్ 1న ఎల్పీజీ సిలిండర్ల ధరలను సమీక్షించనున్నాయి. అంతర్జాతీయ ఇంధన ధరలకు అనుగుణంగా గృహ, వాణిజ్య సిలిండర్ల ధరలలో మార్పులు ఉంటాయి. ఇది వినియోగదారుల ఖర్చులపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా సిలిండర్ ధరలను ప్రతి నెల సమీక్షిస్తారు.

మరోవైపు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) పాలసీ వైఖరిని అనుసరించి, పలు బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రుణాలపై వడ్డీ రేట్లను సవరించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఎఫ్‌డీ రేట్లను తగ్గించాయి. అలాగే, కొన్ని బ్యాంకులు తమ క్రెడిట్ కార్డుల నిబంధనలను మారుస్తున్నాయి. రివార్డు పాయింట్లు, లావాదేవీల ఛార్జీలు, లాంజ్ యాక్సెస్ వంటి ప్రయోజనాల్లో మార్పులు ఉండనున్నాయి. సంబంధిత బ్యాంకులు జారీ చేసిన కొత్త నిబంధనలను సరిచూసుకోవాలని వినియోగదారులకు సూచించారు.

అత్యంత ముఖ్యంగా, ఆధార్ కార్డులో వివరాలను ఉచితంగా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకునేందుకు యూఐడీఏఐ కల్పించిన గడువు జూన్ 14తో ముగియనుంది. ఆ తర్వాత చిరునామా వంటి వివరాలను మార్చుకోవాలంటే ఫీజు చెల్లించాల్సి రావచ్చు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) మ్యూచువల్ ఫండ్ల లావాదేవీలను వేగవంతం చేసేందుకు తెచ్చిన కొత్త నిబంధనలు కూడా జూన్ నుంచి దశలవారీగా అమల్లోకి రానున్నాయి.

# ఏపీ లిక్కర్ కేసు: ప్రణయ్ ప్రకాశ్ విలాసాలు, నగదు కట్టల గుట్టు విప్పిన సిట్ ఛార్జిషీట్!

దర్యాప్తు బృందం... ఏసీబీ కోర్టులో మరో అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఈ తాజా ఛార్జిషీట్‌లో నిందితుడు ప్రణయ్ ప్రకాశ్ ఆర్థిక లావాదేవీలను సిట్ ఆధారాలతో కోర్టు ముందు ఉంచింది.

సిట్ సమర్పించిన నివేదిక ప్రకారం.. వివిధ డిస్టిలరీల నుంచి వందల కోట్ల రూపాయల మేర వసూళ్లకు పాల్పడిన వ్యవహారంలో ప్రణయ్ ప్రకాశ్ అత్యంత కీలక సూత్రధారిగా వ్యవహరించారు. ఈ వసూళ్ల పర్వంలో ఆయన ఒంటరిగా కాకుండా, లూప్‌లో ఉన్న పలువురు ప్రభావవంతమైన వ్యక్తులతో కలిసి ఒక సిండికేట్‌గా పనిచేసినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది.

ప్రణయ్ ప్రకాశ్ మద్యం అక్రమ సంపాదనతో ఎలాంటి విలాసవంతమైన జీవితాన్ని గడిపారనేది సిట్ ఛార్జిషీట్‌లో వివరంగా పేర్కొంది. వైసీపీ నేత చెవిరెడ్డితో కలిసి పలుమార్లు విదేశీ పర్యటనలు చేసినట్లు సిట్ ఆధారాలు సేకరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కెసిరెడ్డితో కలిసి చార్టర్డ్ విమానాల్లో ప్రయాణిస్తూ, దేశ విదేశాల్లోని అత్యంత ఖరీదైన హోటళ్లలో బస చేస్తూ కోట్లాది రూపాయలు విలాసాలకు తగలేసినట్లు సిట్ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.

ఈ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన మరో దిగ్భ్రాంతికరమైన అంశం ఏమిటంటే... మద్యం అక్రమ లావాదేవీల ద్వారా వసూలైన లెక్కల్లో లేని భారీ నగదును దాచడానికి నిందితులు ఒక ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) పలు నగరాల్లోని విలాసవంతమైన అపార్ట్‌మెంట్లను కేవలం నగదు దాచడానికే అద్దెకు తీసుకున్నారు. ఆ ఫ్లాట్లలోని రహస్య ప్రదేశాల్లో పెద్ద ఎత్తున నగదు కట్టలను భద్రపరిచినట్లు సిట్ ఆరోపించింది.

ఈ గుట్టు మొత్తాన్ని సిట్ అధికారులు పక్కా టెక్నికల్ ఆధారాలతో బట్టబయలు చేశారు. నిందితుల మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల నుంచి సేకరించిన డేటాను డిజిటల్ ఫోరెన్సిక్ విశ్లేషణ చేయడం ద్వారా ఈ వాస్తవాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలు, లొకేషన్ డేటా, వాట్సాప్ చాట్‌లను సమగ్రంగా క్రోడీకరించి ఏసీబీ కోర్టుకు సమర్పించారు.

సిట్ దాఖలు చేసిన ఈ తాజా ఛార్జిషీట్ ఆధారంగా రాబోయే రోజుల్లో మరికొందరు కీలక నేతలకు, అధికారులకు నోటీసులు వచ్చే అవకాశం ఉందనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో గట్టిగా వినిపిస్తోంది.

# తెలంగాణ ఎడ్‌సెట్ 2026 ఫలితాలు విడుదల

తెలిపారు.

ఈ ఏడాది ఎడ్‌సెట్‌కు మొత్తం 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 29,342 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 28,446 మంది అర్హత సాధించినట్లు ప్రకటించారు. బానోత్ అజిత్ సాయి ప్రథమ ర్యాంకు సాధించి టాపర్‌గా నిలిచారు.

ఎడ్‌సెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో రెండేళ్ల బీఈడీ కోర్సులో చేరేందుకు అర్హులు. అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ ట్ప్రజూం://వసఎవొ్.స్త్రఎష్ట్రవ.ఖఎ.అఅ/ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

# ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు: మంత్రి కందుల దుర్గేష్!

ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు.

# డీఎస్సీ అత్యంత పారదర్శకం..

చేయడానికి గానీ ఎక్కడా అవకాశం లేదని, ఇప్పటివరకు ఈ ప్లాట్‌ఫామ్‌పై అలాంటి ఫిర్యాదులు రాలేదని ఆయన అన్నారు. ఇది పాత పద్ధతిలో ఓఎంఆర్ షీట్లపై పెన్సిల్‌తో రాసి, వాటిని స్కాన్ చేసే విధానం కాదని, పూర్తిగా ఆన్‌లైన్‌లో జరిగే పటిష్టమైన ప్రక్రియ అని తెలిపారు.

పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ

రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాలతో పాటు, ఇతర రాష్ట్రాల్లోని హైదరాబాద్ వంటి నగరాల్లో కలిపి మొత్తం 154 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కేంద్రాలన్నింటినీ ముందుగానే ప్రభుత్వ, టీసీఎస్ బృందాలు తనిఖీ చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే ఎంపిక చేశామని చెప్పారు.

మార్చి 6 నుంచి ఏప్రిల్ 2 వరకు సుమారు 24 రోజుల పాటు 89 సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రభుత్వ, టీసీఎస్ ఇన్విజిలేటర్లతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని, అలాంటి సమాచారం కూడా తమ దృష్టికి రాలేదని స్పష్టం చేశారు.

ఫలితాల ప్రకటనలో పూర్తి పారదర్శకత

ఫలితాల విషయంలో వస్తున్న వార్తలు అవాస్తవమని కోన శశిధర్ కొట్టిపారేశారు. పరీక్షలు ముగిసిన వెంటనే మే 5న ప్రాథమిక కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించామని, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరించి జూన్ 1న తుది కీ విడుదల చేశామని తెలిపారు.

వేర్వేరు సెషన్లలో పరీక్షలు జరిగినందున, శాస్త్రీయమైన నార్మలైజేషన్ విధానంలో స్కోర్‌లను లెక్కించి, జూన్ 11న డీఎస్సీ స్కోర్లను, జూన్ 22న టెట్-డీఎస్సీ కలిపిన స్కోర్లను అన్ని జిల్లాల వారీగా వెబ్‌సైట్‌లో ప్రచురించామని చెప్పారు. ఆ జాబితాలు ఇప్పటికీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, వాటిని తొలగించారనడంలో వాస్తవం లేదని అన్నారు. కొందరికి మాత్రమే పంపారని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.

దరఖాస్తుల నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వరకు

ప్రారంభంలో దరఖాస్తు సమయంలోనే అన్ని సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలని నిబంధన పెట్టామని, అయితే అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో సమర్పించేలా వెసులుబాటు కల్పించామని శశిధర్ తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ కూడా ఎక్కడా అవరోధాలు లేకుండా ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా జరిగిందని, అభ్యర్థుల సందేహాల నివృత్తికి ప్రతి జిల్లాలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని వివరించారు.

మొత్తం మీద 16,347 పోస్టుల భర్తీకి సంబంధించిన ఈ డీఎస్సీ ప్రక్రియలో ప్రతి దశనూ అత్యంత పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి చేశామని కోన శశిధర్ స్పష్టం చేశారు.

# యువ కిశోరం నారా లోకేశ్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే, జగన్ కొత్త కట్టుకథలు అల్లుతున్నారు



తనవల్ల కాని అసాధ్యాలను లోకేశ్ ఆచరణ సాధ్యం చేయడాన్ని జగన్ భరించలేకపోతున్నాడు :

ఈర్ష్య అసూయతోనే డీఎస్సీలో అక్రమాలంటూ గగ్గోలు పెడుతున్నాడు. :

డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు జగన్ కు కలవచ్చిందా..ఆత్మలు చెప్పాయా? :

ఏ ఆధారాలతో జగన్.. వైసీపీనేతలు డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్నారు? :

అబద్ధాలు..అడ్డగోలు విమర్శలతో పరపతి పెంచుకోవాలన్నదే జగన్ ప్రయత్నం :

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, తరిగిపోని మహిళాభిమానంతో నారా లోకేశ్ తిరుగులేని నాయకుడు అయ్యాడు

టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరుపతి తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి జిల్లా బ్యూరో ,(కింగ్ )

"కూటమిప్రభుత్వంలో, టీడీపీలో జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న యువ కిశోరం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్ ను రాజకీయంగా ఎదుర్కోవడం అసాధ్యమని తెలిసే.. జగన్, వైసీపీనేతలు డీఎస్సీలో అక్రమాలంటూ కొత్త కట్టుకథలు మొదలుపెట్టారని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరుపతి తుడా చైర్మన్, టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. జగన్ ఐదేళ్లలో సాధించలేని నిరుద్యోగుల దశాబ్దాల కలను, నారా లోకేశ్ కేవలం 150 రోజుల్లో నిజం చేశారు. 16,347 పోస్టుల భర్తీతో ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాల్లో శాశ్వత వెలుగులు నింపారు. తనవల్ల కాని ఇలాంటి అసాధ్యాలను యువ కిశోరం నారా లోకేశ్ ఆచరణ సాధ్యం చేస్తూ, ప్రజల మనసులు గెలుస్తున్నాడన్న అక్కసు, భరించలేని ఈర్ష్య, అసూయతోనే జగన్ డీఎస్సీలో అక్రమాలంటూ గగ్గోలు పెడుతున్నాడు అని తిరుపతి తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి విమర్శించారు. మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు జగన్ కు పగటి కల వచ్చిందా? లేక ఆయనకు మాత్రమే కనిపించే ఆత్మలేవైనా చెప్పాయా? డీఎస్సీకి సన్నద్ధులై, మోసపోయిన అభ్యర్థులెవరైనా ఆయన్ని కలిసి తగిన సాక్ష్యాధారాలిచ్చి, తమకు అన్యాయం జరిగిందని చెప్పారా? ఏ ఆధారాలతో జగన్.. వైసీపీ నేతలు డీఎస్సీలో అక్రమాలని విషప్రచారం చేస్తున్నారు? వారివద్ద ప్రభుత్వం తప్పుచేసినట్టు సరైన ఆధారాలుంటే, న్యాయస్థానాలను ఆశ్రయించైనా నిరుద్యోగులకు న్యాయం చేయవచ్చు కదా! జగన్ విధానం మొదటినుంచీ అదే. ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువ కిశోరం మంత్రి నారా లోకేశ్ లపై బురదజల్లడం.. తప్పించుకు తిరగడం. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై, ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలపై మాట్లాడే ధైర్యం లేని జగన్.. అబద్ధాలు, అసత్యాలతో అడ్డగోలు విమర్శలతో ప్రజల్లో పరపతి పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు గత ఐదేండ్ల జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు జగన్ అండ్ కో చేస్తున్న అసత్య ఆరోపణలు అరాచకాలు చూస్తూ ఉంటారని అనుకోవడం జగన్ అవివేకం అని తిరుపతి తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ కిశోరం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ని విమర్శించే అర్హత మీకు లేదని టీడీపీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.

33 శాతం రిజర్వేషన్ల నిర్ణయంతో లోకేశ్ 'రియల్ హీరో' అయ్యాడు

కేంద్రప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును అమలుచేసినా, చేయకపోయినా పార్టీలో, పదవుల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామన్న యువ కిశోరం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నారా లోకేశ్ నిర్ణయంపై నారీమణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మహానాడు వేదికపై ప్రకటించిన అనూహ్య నిర్ణయంతో యువ కిశోరం నారా లోకేశ్ గారు మహిళల రియల్ హీరో అయ్యాడు అని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. వెలకట్టలేని, ఎప్పటికీ తరిగిపోని మహిళాభిమానంతో ఆయన తిరుగులేని భావినాయకుడు కానున్నారు. మగువల మనసెరిగి, వారి ప్రేమాభిమానాలు పొందేలా వ్యవహరిస్తున్న యువ కిశోరం నారా లోకేశ్ ఆలోచనావిధానంతో పోలిస్తే.. ఆస్తికోసం తల్లిని, చెల్లిని గెంటేసిన జగన్ ఎందుకు పనికొస్తాడంటూ అక్కచెల్లెళు వైసీపీ అధినేతపై దుమ్మెత్తిపోస్తున్నారు అని తిరుపతి తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. నా అక్కచెల్లెళ్లు అంటూ నమ్మించి నట్టేటముంచాడని శాపనార్థాలు పెడుతున్నారు." అని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. పిలిస్తే పలికే నాయకుడు నిస్వార్థ సేవకుకుడు ఆపదలో ఉన్న వారిని ఆదుకొనే సేవామూర్తి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఎందరికో ఆదర్శంగా నిలిచిన ప్రజల హృదయాల్లో నుంచి పుట్టిన ప్రజాదరణ పొందిన యువ కిశోరం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కి యావత్ మహిళాలోకం శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, యువ కిశోరం నారా లోకేష్ కి ప్రజల చల్లని దీవెనలు భగవంతుడు దివ్య ఆశీస్సులు ఉన్నంత వరకు ఏ దుష్టశక్తులు ఏమి చేయలేవని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. యువ కిశోరం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ వారికి శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి అనుగ్రహం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు ప్రముఖ వ్యాపార దిగ్గజం డాలర్స్ గ్రూప్ అధినేత, టిడిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరుపతి తుడా చైర్మన్, టిటిడి బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యులు డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు.


## సినిమా

# ఐపీఎల్ ఫైనల్‌లో గెలుపు గుజరాత్‌దే, ఎందుకంటే..!: పీయూష్ చావ్లా జోస్యం

హోమ్ గ్రౌండ్ అడ్వాంటేజ్‌తో గుజరాత్‌కు గెలుపు అవకాశాలు ఎక్కువని విశ్లేషణ

గుజరాత్‌కు 60-40 గెలుపు అవకాశాలు ఉన్నాయన్న చావ్లా

ఫైనల్లో ఏ జట్టు గెలిచినా ఇది రెండో ఐపీఎల్ టైటిల్



ఐపీఎల్ 2026 సీజన్ ఫైనల్ సమరానికి రంగం సిద్ధమైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మే 31న జరగనున్న టైటిల్ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), గుజరాత్ టైటాన్స్ (జీటీ) తలపడనున్నాయి. ఈ కీలక మ్యాచ్‌లో ఆర్సీబీపై గుజరాత్ జట్టే గెలుస్తుందని భారత మాజీ క్రికెటర్ పీయూష్ చావ్లా జోస్యం చెప్పాడు.

ఆర్సీబీ అద్భుత ఫామ్‌లో ఉన్నప్పటికీ, ఫైనల్ మ్యాచ్ గుజరాత్ సొంత మైదానంలో జరగడమే ఆ జట్టుకు బలమని చావ్లా అభిప్రాయపడ్డాడు. అహ్మదాబాద్ స్టేడియాన్ని గుజరాత్ ఈ సీజన్‌లో తమకు కంచుకోటగా మార్చుకుందని, ఇక్కడ ఆడిన 7 మ్యాచ్‌ల్లో 5 గెలిచిందని గుర్తుచేశాడు. సొంత ప్రేక్షకుల మద్దతు, పిచ్‌పై పూర్తి అవగాహన వంటి అంశాల వల్ల గుజరాత్‌కు 60-40 గెలుపు అవకాశాలు ఉన్నాయని విశ్లేషించాడు.

ఈ ఫైనల్ పోరు ఆసక్తికరంగా మారింది. క్వాలిఫయర్-1లో గుజరాత్‌ను ఆర్సీబీ 92 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. అయితే, క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రాయల్స్‌పై శుభ్‌మన్ గిల్ (53 బంతుల్లో 104) అద్భుత సెంచరీతో గుజరాత్ ఏకంగా 215 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్‌కు దూసుకొచ్చింది.

గుజరాత్ 2022లో, ఆర్సీబీ 2025లో తమ తొలి ఐపీఎల్ టైటిళ్లను గెలుచుకున్నాయి. ఇప్పుడు ఎవరు గెలిచినా వారికిది రెండో కప్ అవుతుంది. అద్భుత ఫామ్‌లో ఉన్న డిఫెండింగ్ ఛాంపియన్‌ను, సొంతగడ్డపై బలంగా ఉన్న గుజరాత్ టైటాన్స్ ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

# విజయవాడలో 'పెద్ది' గర్జన... జూన్ 1న గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్


విజయవాడలో 'పెద్ది' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్

జూన్ 1న ఇందిరా గాంధీ స్టేడియంలో ఘనంగా వేడుక

జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న సినిమా

రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులు

ఆంధ్రాలో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతి




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. జూన్ 1వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు చిత్రబృందం సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో చిత్ర హీరోహీరోయిన్లు, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొననున్నారు.

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇందులో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

గ్రామీణ క్రీడా నేపథ్యంతో కూడిన ఈ చిత్రం ప్రమోషన్లను చిత్రబృందం దూకుడుగా నిర్వహిస్తోంది. ఇప్పటికే ముంబైలో ట్రైలర్ లాంచ్, ఢిల్లీలో ప్రెస్ మీట్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మరోవైపు, నార్త్ అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 3 నుంచి టికెట్ ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం తెలిసిందే. రిలీజ్‌కు కొద్ది రోజుల ముందు విజయవాడలో జరగనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుపతి..


## వైభవంగా శ్రీ గోవిందరాజస్వామి రథోత్సవం

## భక్తి పారవశ్యంలో రథాన్ని లాగిన వేలాది మంది భక్తులు

## ఆత్మతత్వాన్ని చాటిన దివ్య రథయాత్ర







తిరుపతి జిల్లా బ్యూరో ,(కింగ్ )

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శనివారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలతో తిరువీధులు మార్మోగగా, వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు.

ఉదయం 5.40 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీ రోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. మార్గమంతా భక్తులు టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారికి మంగళారతులు అర్పించారు.

రథోత్సవం వెనుక ఆధ్యాత్మిక సందేశం

రథోత్సవం కేవలం ఉత్సవం మాత్రమే కాదు, ఆత్మజ్ఞానాన్ని బోధించే మహత్తర తాత్త్విక సందేశం కూడా. ఆత్మను రథికుడిగా, శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనసును పగ్గంగా, ఇంద్రియాలను గుర్రాలుగా, విషయాలను వీధులుగా భావించడం ద్వారా ఆత్మ ▪ అనాత్మ వివేకాన్ని ఈ ఉత్సవం భక్తులకు బోధిస్తుంది.

వేడుకగా స్నపన తిరుమంజనం

రథోత్సవం అనంతరం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి, నమ్మాళ్వార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, వివిధ పండ్లరసాలతో విశేష అభిషేకం చేశారు.

నేడు అశ్వవాహనంపై గోవిందుడి దివ్య దర్శనం

సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ జరగనుంది. అనంతరం రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

రథోత్సవంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ జి. భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, ఆలయ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, పోలీసు అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మే 31న కపిలతీర్థంలో చక్రస్నానం

శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 31, ఆదివారం ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు కపిలతీర్థం (ఆళ్వార్ తీర్థం)లో చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఉదయం 6 గంటలకు స్వామివారు, అమ్మవార్లు తిరుచ్చిపై, చక్రతాళ్వార్ పల్లకీలో కపిలతీర్థానికి ఊరేగింపుగా బయలుదేరనున్నారు.

చక్రస్నానం అనంతరం పీఆర్ తోటకు వేంచేపు చేసి, సాయంత్రం 6 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

# నూతన బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గోకవరం ,(కింగ్ )

గోకవరంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. రోడ్డు విస్తరణలో వ్యాపార దుకాణాలు పాక్షికంగా నష్టపోవడం వలన దుకాణదారులు ఎమ్మెల్యే కు తమ గోడును మొర పెట్టుకోవడం జరిగింది. నష్టపోతున్న దుకాణదారులను ఆదుకోవాలని రాజమహేంద్రవరం ఆర్డిఓ ఆర్ శివ రాముడు ను కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ వారు గత వైసిపి ప్రభుత్వంలో అప్రూవల్ చేసిన డిపిఆర్ కొనసాగిస్తున్నారని, బ్రిడ్జి మార్పునకు ఢిల్లీ వెళ్లి నేషనల్ హైవే అథారిటీ వారిని కోరడం జరిగిందని అయితే డిపిఆర్ మార్పు జరిగితే టెండర్ రద్దు అవుతుందని, మరల కొత్త డి పి ఆర్ కు ఎక్కువ సమయం పడుతుందని వారు తెలపడం వలన ట్రాఫిక్ తీవ్ర సమస్యగా మారిందని , తప్పని పరిస్థితుల్లో వల్ల బ్రిడ్జి పనులను ప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై



ఇప్పుడు గత వైసిపి నాయకులు రూపొందించిన డిపిఆర్ పై విమర్శలు చేయదలుచుకోలేదని , కేవలం ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసమే ఆలోచిస్తున్నామన్నారు. అదేవిధంగా బ్రిడ్జి విస్తరణలో దగ్గరలో ఉన్న చర్చి కాంపౌండ్ వాల్ నష్టపోవడం వల్ల చర్చి కాంపౌండ్ వాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, మండల కన్వీనర్ పిల్ల అర్జున్ సారది (చంటిబాబు), సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మనదొర, మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ ,రాజమండ్రి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, దాసరి సీతారామకృష్ణ, మండిగ గంగాధర్ , గళ్ళ రాము, ఆచంట రాజు, పోసిన ప్రసాదు, ఎస్ బాబు, గన్నెడ్డి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాను-ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

కైకలూరు ,(కింగ్ )

కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు నియోజకవర్గంలోనినాలుగు మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు పోస్టల్ ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించారు ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ గత ఏడాది చేయించిన ఇన్సూరెన్స్ ను రెన్యువల్ చేశామని అలాగే నూతన విలేకరులకు కూడా ఇన్సూరెన్స్ చేయించామని వారి సంఖ్యామానికి ఎల్లప్పుడు




అండగా ఉంటామని తెలిపారు గతంలో మా ప్రభుత్వంలోనే విలేకరులకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత కోటం ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు పోస్టల్ ఇన్సూరెన్స్ ఒక్కొక్కరికి ఎనిమిది వందల రూపాయలు కట్టామని ఒకవేళ వారికి ఏమైనా జరగరాని జరిగితే వారి కుటుంబానికి 15 లక్షల రూపాయలు బీమా అందుతుందని చెప్పారు సమాజంలో జరిగే విషయాలు పొరపాట్లకు తావు లేకుండా నిజాలు వాస్తవాలు అందరికీ చేరవేస్తూ నవ సమాజ స్థాపనకు ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు ప్రజలకు వ్యవస్థలకు సహకరిస్తూ వార్తలు రాయాలని తెలిపారు అనంతరం తమ భవిష్యత్తుకు భద్రత కల్పించే విధంగా ఆలోచించి తమకు పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించినందుకు ఎమ్మెల్యే కామినేని నీ విలేకరుల సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండల సభ్యులు కమ్మిలి విట్టల్ రావు ఎన్డీఏ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( ఎస్ ఐ ఆర్ )సర్వే సమగ్రంగా జరగాలి 29వార్డులో వైసిపి దక్షిణ బూత్ ఏజెంట్లకు శిక్షణ పవర్ ప్రజెంటేషన్ ద్వారా బి ఎల్ ఏ లకు అవగాహన

విశాఖపట్నం,(కింగ్ )





విశాఖ మహా నగర దక్షిణ నియోజకవర్గం దక్షిణ బూత్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమంతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం జరిగింది. దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షుడు పీతల వాసు అధ్యక్షతన శనివారం జగదాంబ జంక్షన్ రమేష్ కన్వెన్షన్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, రాష్ట్ర పార్టీ సెక్రెటరీ కోఆర్డినేషన్ హర్ష రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోమటి శ్రీను,జిల్లా అధ్యక్షులు కేకే రాజు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, హాజరయ్యారు. వైసీపీ బూత్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం, ఎస్ఐఆర్ ఓటర్ల ప్రత్యేకసమగ్ర సవరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొన్ని ముఖ్యమైన అంశాలను బి ఎల్ ఏ ల కు, వైసీపీ శ్రేణులకు వివరించారు. ఈ సందర్భంగా నియోజవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ నగర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణలో జరుగుతున్న అవకతవకలపై ప్రతి బూత్ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( ూ×= )సర్వే పేరుతో కొన్ని రాష్ట్రాల్లో భారీ ఎత్తున ఓట్లు తొలగింపు చేశారని.. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఎస్ ఐ ఆర్ సర్వే ప్రారంభమవుతుందని . కావున ఈ యొక్క సర్వే పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బి ఎల్ ఏ లు లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉందన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ప్రతీ బూత్ కమిటీ సభ్యుడు పూర్తి అవగాహన చేసుకుంటూ రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన బి ఎల్ ఎ ఫారాలను సిద్ధం చేశామన్నారు. ఓటరు జాబితాలో అవకతవకలపై బిఎల్ఎ లతో పాటుగా పార్టీ శ్రేణులు కూడా అప్రమత్తంగా ఉండాలనీ వాసుపల్లి పిలుపునిచ్చారు. పార్టీ విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్నారు. ప్రతి ఓటరుతో మమేకమై పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల్లో గెలుపు బూత్ స్థాయి నిర్వహణపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. 10 నుండి 20 ఏళ్లలోపు ఒకసారి వచ్చే ఈ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బాధ్యతాయుతంగా సర్వే చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్ కోడిగుడ్లల పూర్ణిమ శ్రీధర్,తోట పద్మావతి,వార్డ్ ప్రెసిడెంట్ ,పీతల వాసు, దశమంతులు మాణిక్యాలరావు ,దొడ్డి బాపూఆనంద్,పిన్నింట్ల రాజారెడ్డి, ముత్తాబత్తుల రమేష్, మహమ్మద్ షకిల్, గురజారపు రవి, ముజీబ్ ఖాన్,భీశెట్టి ప్రసాద్, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ లింగం శ్రీను,మాజీ కార్పొరేటర్ పత్తిరపల్లి రాము,జిల్లా జనరల్ సెక్రెటరీ గనగల రామరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు,జిల్లా సెక్రటరీ అభిరెడ్డి ఆది విష్ణు రెడ్డి , పద్మనాభం అమ్మాజీ, స్టేట్ బీసీ నాయకులు లండ రమణ, మైఖేల్ రాజు,స్టేట్ నాయకులు పరవాడ ఈశ్వర్, అనురాధ,బోరా విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, సాగర్, ఈతలపాక విజయ్ భాస్కర్,జిల్లా ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,వద్దాది దిలీప్,ప్రసాద్,236 బూత్ ప్రెసడెంట్స్,జిల్లా అనుబంధ సంఘాల, సౌత్ అనుబంధ సంఘాల,వార్డ్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# తంటికొండలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గోకవరం ,(కింగ్ )

తంటికొండ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి తాటేకు పాకలు అగ్రికి ఆహుతి అయినవి. కొత్తగా 3 నెలలు కింద నిర్మించిన ఆకుల సత్తిబాబు టిఫెన్ హోటల్, జొన్నల రాజా కిరాణా షాప్ పూర్తిగా అగ్నికి బూడిదైనవి. శనివారం నాడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తంటికొండలో బాధితులను పరామర్శించారు. నష్టపోయిన వారికి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. నష్టపోయిన వారికి ప్రభుత్వపరంగా సహాయం అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ రెండు కుటుంబాలకు వేరువేరుగా రూ. 5 వేలు చొప్పున మొత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, గోకవరం మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, క్లస్టర్ కో -ఇన్చార్జ్ బద్దిరెడ్డి బాబి, గెడ్డం బాబు ,మలిరెడ్డి సిరి,బద్దిరెడ్డి రవి, గళ్ళ రాము, నాగం వెంకటపతి, జనసేన నాయకులు మిరియాల గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి సంధ్యారాణి.

సాలూరు,(కింగ్ )

ఖరీఫ్-2026 సీజన్‌కు రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాల పంపిణీ ప్రారంభించిన గిరిజన శాఖ. స్త్రీ. శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి.సంధ్యారాణి.అనంతరం మంత్రి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు, వ్యవసాయ పరికరాలు సకాలంలో



అందించేందుకు చర్యలు జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలు సిద్ధం. 8,883 క్వింటాళ్ల వరి విత్తనాలను 90 శాతం రాయితీపై రైతులకు అందజేత పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు ఎస్టీ రైతులకు 90%, ఇతర రైతులకు 50% రాయితీతో పంపిణీ జీలుగ, కట్టె జనుము, పిల్లి పెసర విత్తనాలను పెద్ద ఎత్తున రైతులకు సరఫరా ఐటీడీఏ ఆధ్వర్యంలో 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్ధిదారులకు పంపిణీ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సంధ్యారాణి సాలూరు నియోజకవర్గ రైతులకు 8,100 పిఎండిస్. కిట్ల పంపిణీ. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతత, తేమ నిల్వ, రైతుల ఆదాయం పెంపే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాలుగున్నారు.

# నారా లోకేష్ కి మహిళా నేతలతో కలిసి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సంధ్యారాణి

సాలూరు,(కింగ్ )

మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన హైబ్రిడ్ మహానాడు దిగ్విజయంగా జరిగింది.. 17 లక్షల మంది పాల్గొనడం చాలా సంతోషం దేశంలో ఏ పార్టీ చేయని విధంగా, వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్ ఇస్తూ నిర్ణయం తీసుకున్న చంద్రబాబు నాయుడు గారికి, ప్రతిపాదన చేసిన నారా లోకేష్ గారికి మహిళా నేతలతో కలిసి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సంధ్యారాణి సాలూరు నియోజకవర్గంలో మహానాడు విజయవంతం చేసిన టీడీపీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలిపిన మంత్రి



# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి.

## ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాధా నాయుడు.

సాలూరు,(కింగ్ )




పెంచిన పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని కోరుతూ శనివారం సాలూరు పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏఐటియుసి జిల్లా కార్యదర్శి,ఏపీ శ్రామిక మహిళ ఫోరం కన్వీనర్ బలగ రాధా నాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన్య ప్రజలు బ్రతకడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడి జీవితాన్ని అధోగతి పాలు చేస్తున్నాయని ఆరోపించారు.ఇప్పటికే వాణిజ్య గ్యాస్ ధర అందనంత దూరానికి పెంచారని ఇప్పుడు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతున్నారని ఇది చాలా దుర్మార్గమన్నారు. ఇప్పుడు ధరలు పెంచడం అంటే ఇంధన కంపెనీలకు లాభాలు చేకూర్చడానికేనని అన్నారు.అలాగే నరేంద్ర మోడీ తీసుకున్న విదేశాంగ విధానాల వలన ఈ రోజు మన దేశానికి పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని, అమెరికాకి మోడీ సాగిలపడి నమస్కారం చేస్తూ అమెరికాకు జూనియర్ భాగస్వామిగా తయారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ చమురు ధరలు గ్యాస్ ధరలు విపరీతంగా పెంచుతుంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, స్పందించకపోవడం అన్యాయమని వీళ్లంతా బిజెపి పార్టీకి ఊడిగం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించకపోతే ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికుల పాల్గొన్నారు.

# మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదు..

## మాదకద్రవ్యల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..

మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..

మాదక ద్రవ్యల అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి..

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.




విజయవాడ,(కింగ్ )



మాదక ద్రవ్యల మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదని మాదకద్రవ్యల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకై ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ నార్కో కోఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి సమన్వయం సమావేశం శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించే వ్యక్తిని మాత్రమే కాకూండా వారికి సంబంధించిన మొత్తం కుటుంబంపై తీవ్రంగా ప్రభావాన్ని చూపుతుందన్నారు. డ్రగ్స్ సేవించడం వలన శరీరం మనస్సు సమాజిక జీవితం చిన్న భిన్నమవుతుందన్నారు. శరీరక ఆనారోగ్యంతో పాటు గుండె జబ్బులు కాలేయం, ఊపిరితిత్తుల సమస్యల బారిన పడి రోగనిరోధక శక్తి తగ్గడం ద్వారా ప్రాణాపాయస్థితికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. మానసిక ఆందోళన జ్ఞాపకశక్తి తగ్గడం ఏకాగ్రత లోపించడం తదితర కారణాలతో డిప్రెషన్‌కి లోనై కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో పాటు చట్టపరమైన చిక్కులను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందన్నారు. జిల్లాలోని గుర్తించిన సుమారు 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరు గురించి ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయిచేయీ కలిపి అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈగల్ స్టాల్స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యలను సమూలంగా నివారించేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థతో పాటు సమాజాన్ని అస్తవ్యస్తం చేసే మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్తాములు కావాలన్నారు. మాదక ద్రవ్యల సరఫరా వినియోగం చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని పటిష్టమైన పోలీస్ నిఘాను ఏర్పాటు చేసి ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని గురించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యల నిర్మూలన వినూత్న కార్యక్రమాలను ఉద్యమంగా నిర్వహించి యువతలో అవగాహన కల్పిస్తున్నామని సీపీ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచాడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ చెల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు నివారణపై ప్రులలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం ఫణి దూర్జటి, డిఇవో చంద్రకళ. ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఎం అనిల్ కుమార్డ

# న్యాయ విజయాలతో సిద్ధార్థ్ లూత్రా

## రాష్ట్ర ప్రభుత్వ కేసులను బలోపేతం చేశారు

అమరావతి, ,(కింగ్ )



క్రిమినల్ మరియు రాజ్యాంగ చట్ట రంగాలలో తన ప్రావీణ్యానికి గుర్తింపు పొందిన, భారత సుప్రీంకోర్టులో ప్రఖ్యాత న్యాయవాది అయిన సీనియర్ అడ్వకేట్ సిద్ధార్థ్ లూత్రా, ప్రముఖ న్యాయ వివాదాలలో పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సాటిలేని న్యాయ నైపుణ్యాన్ని అందిస్తూనే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రజా సంస్థలకు ప్రాతినిధ్యం వహించిన దశాబ్దాల అనుభవాన్ని ఉపయోగించి, ఆయన వ్యూహాత్మక జోక్యాలు ఫలితాలను మరియు పటిష్టమైన వాదనలను సాధించిపెట్టాయి.

ప్రస్తుతం, శ్రీ లూత్రా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ మరియు మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చురుకుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో, శ్రీ లూత్రా ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, రాజస్థాన్ మరియు పశ్చిమ బెంగాల్ వంటి అనేక ఇతర రాష్ట్రాలకు కూడా కోర్టుల ముందు పలు ప్రముఖ కేసులలో ప్రాతినిధ్యం వహించారు.

సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా నిర్వహించిన కీలక కేసులు మరియు ఇటీవలి ప్రాతినిధ్యం:

కీలకమైన విషయాలలో వాదనను బలపరిచేందుకు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రాను నియమించారు:

తమిళనాడులో డాక్టర్ సుబ్బయ్య హత్య – సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా ప్రాతినిధ్యం వహించిన తమిళనాడు ప్రభుత్వం, హైకోర్టు తీర్పుపై అప్పీల్ చేయగా, సుప్రీంకోర్టు తొమ్మిది మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

- ఎన్. సంజయ్
- ఏడీజీపీ ఏపీ: టెండర్ల అవకతవకలు మరియు దుర్వినియోగం కేసులో నిందితులకు మంజూరు చేసిన ముందస్తు బెయిల్‌ను సవాలు చేస్తూ దాఖలైన కేసులో భారత సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున వాదించారు.
- టీడీపీ లడ్డు కేసు (సీబీఐ విచారణ): కల్తీ ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడం.
- మద్యం కుంభకోణం (ఎఫ్ఐఆర్ నెం. 21/2024): ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రత్యేక న్యాయమూర్తి మరియు భారత సుప్రీంకోర్టులో దాఖలైన పలు బెయిల్ దరఖాస్తులలో ప్రాసిక్యూషన్‌గా రాష్ట్రం తరపున వాదించడం.
- పత్రాల ధ్వంసం మరియు సివిల్ విషయాలు: అధికారిక రికార్డులు మరియు పదవులను పరిరక్షించడం.
- రఘు రామ్ కృష్ణం రాజు
- డిప్యూటీ స్పీకర్ (దాడి కేసు).

చారిత్రాత్మక విజయాలు & రక్షణలు:

- అవినీతి నిరోధక కేసులో విజయం, దీనిలో భారత సుప్రీంకోర్టు, ఏసీబీ ఎఫ్ఐఆర్‌లను (2016–2020) కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది, తద్వారా జరుగుతున్న దర్యాప్తు యొక్క సమగ్రతను సమర్థించింది.

గత సుమారు 2 సంవత్సరాలుగా, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా నైపుణ్యం నుండి అపారమైన ప్రయోజనాలను పొందాయి. ఆయన సామర్థ్యానికి మరియు ఫలితాలకు ప్రాధాన్యత ఇస్తారు. అంతేకాకుండా, ఆయన కేసులలో దాదాపు 30% ఉచితంగా (ప్రో బోనో), న్యాయ సహాయం (రాజూరాజ), అమికస్ క్యూరియా లేదా ప్రజలలోని తక్కువ సౌకర్యాలు గల సభ్యులకు సేవ చేయడానికి నామమాత్రపు రుసుములతో ఉంటాయి.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆవిర్భావం

## తెలుగు జాతి దశాబ్దాల కల సాకారం

తెలుగు ప్రజల పోరాట పటిమకు, నాయకత్వ సంకల్పానికి ప్రతీకగా రైల్వే జోన్..

జూన్ 1ను విజయోత్సవంలా జరుపుకోవాలి.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం,(కింగ్ )




విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానుండటం తెలుగు ప్రజల దశాబ్దాల కల సాకారమైన చారిత్రాత్మక ఘట్టమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ విజయాన్ని ప్రతి తెలుగు వాడి విజయంగా భావిస్తున్నానని, రైల్వే జోన్ సాధన కోసం జరిగిన ఉద్యమాలు, పోరాటాల్లో భాగస్వామి కావడం పట్ల గర్వంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం రాష్ట్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రధాన హామీల్లో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఒకటని గుర్తుచేశారు. దశాబ్దాల పోరాటం, ప్రజల ఆకాంక్షలు, ప్రజాప్రతినిధుల నిరంతర కృషి ఫలితంగానే నేడు దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆవిర్భవించిందన్నారు.

తెలుగు ప్రజల ఆకాంక్షలకు న్యాయం

విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు కార్యకలాపాలు ప్రారంభించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని పల్లా పేర్కొన్నారు. రైల్వే పరిపాలన, మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త ప్రాజెక్టులు, ఉద్యోగ అవకాశాల కల్పనలో ఈ జోన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడం తెలుగు ప్రజల పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.విజయోత్సవం లా జరుపుకోవాలి.దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగు ప్రజల విజయ పర్వంగా భావించాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఈ చారిత్రాత్మక సందర్భాన్ని ఘనంగా జరుపుకోవాలని కోరారు.ప్రతి నియోజకవర్గంలో, ప్రతి పట్టణంలో, గ్రామంలో రైల్వే జోన్ సాధనకు గుర్తుగా సంబరాలు నిర్వహించాలని, సమీప రైల్వే స్టేషన్లు, రైల్వే బోర్డుల వద్ద మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని పంచుకోవాలని సూచించారు. ఇది కేవలం ఒక పరిపాలనా నిర్ణయం కాదని... తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి, సంకల్పానికి లభించిన విజయమని పేర్కొన్నారు.

దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆవిర్భావం రాష్ట్ర ప్రగతికి కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని, ఈ విజయాన్ని ప్రజలందరూ తమ విజయంగా భావించి విజయోత్సవంలా జరుపుకోవాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# 216 జాతీయ రహదారి వెంబడి విద్యుత్ టవర్లు ఎత్తు పెంచి పునర్నిర్మించడంలో భూ ములు ఇచ్చిన

## భూయజమాన్యాలకు నష్ట పరిహారాలు అందించే అంశంపై సంప్రదింపులు కమిటీ సమావేశం

### భూయజమానులకు ప్రభుత్వ ధర కంటే 200 శాతం పరిహారం

### జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి



అమలాపురం ,(కింగ్ )

216 జాతీయ రహదారి వెంబడి విద్యుత్ టవర్లు ఎత్తు పెంచి పునర్నిర్మించడంలో భూ ములు ఇచ్చిన భూ యజమానులకు ప్రభుత్వ ధర కంటే 200 శాతం పరిహారం పెంచి ఎకరాకు రూ కోటి చొప్పున సెంటు భూమి ఖరీదు రూ లక్ష గా నిర్ణయించి ఇవ్వనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి వెల్ల డించారు శనివారం స్థానిక కలెక్టరేట్ నందు రెవెన్యూ, జాతీయ రహదారులు ట్రాన్స్కో అధికారులు, భూములు ఇచ్చిన భూ యజమాన్యా లతో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్య క్షతన భూ యజమాన్యా లకు నష్ట పరిహారాలు అం దించే అంశంపై సంప్ర దిం పులు కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూకోనసీమ జిల్లా పరిధిలోని 216 జాతీయ రహదారి వెంబడి, రాజోలు మరియు మామిడికుదురు మండలా లలో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లను పునర్నిర్మించేందుకు జిల్లా పరిపాలన, రక్షణ, భద్రత అంశాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం వేగంగా అడు గులు వేస్తోందన్నారు ప్రస్తుతం 6 మీటర్ల ఎత్తులో ఉన్న 130 కేవీ విద్యుత్ లైన్లకు సంబం ధించిన 8 టవర్ల ఎత్తును 12 మీటర్ల కు పెంచేలా నూతన టవర్ల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియపై ఉన్నత స్థాయి సంప్రదిం పుల కమిటీ సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ట్రాన్స్కో ప్రతినిధులు మరియు భూ యజమానులతో ఈ కీలక సమావేశం నిర్వహించారు ప్రజా భద్రత ప్రాంతీయ ప్రగతిని దృష్టిలో ఉంచుకు ని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్య తతో చేపడుతు న్నట్లు స్పష్టం చేశారు.216 జాతీయ రహదారి విస్తరణ, ఆధునీకరణ పనుల్లో భాగంగా రాజోలు, మామిడి కుదురు మండ లాల పరిధిలో కేవలం 6 మీటర్ల ఎత్తులో ఉన్న 130 కేవీ విద్యుత్ లైన్ల భవిష్య త్తులో ప్రజల భద్రతకు, రవాణాకు తీవ్ర అంతరా యం కలిగించే అవకాశం ఉందని. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం గా, ఆయా ప్రాంతాల్లోని 8 విద్యుత్ టవర్లను తొల గించి, వాటి స్థానంలో 12 మీటర్ల ఎత్తు గల నూతన టవర్లను నిర్మిం చాల్సి ఉందని ఈ నూతన టవర్ల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ విషయంలో భూ ములు కోల్పోతున్న రైతులకు, యజమానులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభు త్వం పూర్తి పారదర్శకంగా వ్యవహరించి ఎకరం విలువను కోటి రూపా యలకు పెంచుతూ సెంటు ధర లక్షగా నిర్ణయించ డం జరిగిందన్నారు భూ యజ మానుల ప్రయోజనాలను కాపాడాలనే సంకల్పంతో సెంటు ధరణి రూ లక్షగా నిర్ణయించి ఇచ్చేందుకు సంప్రదింపుల కమిటీ ద్వారా నిర్ణయించ డమైనదన్నారు.ఎజాతీయ రహదారుల సంస్థ, ట్రాన్స్ కో అధికారులు సమన్వ యంతో వ్యవహరించి, భూ యజమా నులకు చెల్లించా ల్సిన పరిహార ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేయాలని జాతీయ రహదారుల డివిజన ల్ ఇంజనీర్ నిక్కి ని ఆదేశిం చారు అభివృద్ధి పనులకు భూ యజమా నులు సైతం సానుకూ లం గా స్పందించి, సహకరించా లని ఆమె కోరారు ఈ ప్రాజె క్టును నిర్దేశిత కాలపరిమితి లోగా పూర్తి చేసి, ఈ ప్రాం తంలో విద్యుత్ సరఫరా భద్రతను మెరుగుపరచడమే జిల్లా యంత్రాలను ప్రధాన లక్ష్యమన్నారు. టవర్లు ఏర్పా టుకు ఉప యోగించిన స్థలానికే కాకుండా వైర్లు వెంబడి ఉన్న కారిడార్కు చెట్లు పంట నష్టానికి పరిహారాలు అందించడం జరు గుతుం దన్నారు. భూ ఆధారిత రైతు కుటుంబాల హక్కులు పరిరక్షిస్తూ అన్ని రకాల చట్టా న్యాయపరమైన ప్రక్రియలను పాటిస్తూ పారదర్శకంగా పనిచే సి భూ యాజమాన్యాలకు తగిన పరిహారం సమయంలో అందజేసే ప్రయత్నం జరుగు తోందన్నారు ఈ ప్రక్రియ ఈ ప్రాంత అభివృ ద్ధికి, రహదారి భద్రతకు, విద్యుత్ సరఫరా సామ ర్థ్యానికి కీలకమైనద న్నారు ఈ సందర్భంగా రైతులు తమ పొలాలలో విద్యుత్తు లైను మధ్యలో వెళుతుంద ని ఒక పక్కకు మార్చాలని కోరగా సాంకే తిక అంశాలను పరిగణన లో తీసు కొని సాధ్యాసా ధ్యాల పై తగు చర్యలు గైకొనడం జరుగుతుంద న్నారు. ఈ టవర్లు ఏర్పాటుకు 39 సెంట్లు భూమిని ప్రతిపా దించడం జరిగిందన్నారు.ఎఈ సంప్రదిం పుల కమిటీ సమావేశంలో ఆర్డీవో జి మమ్మీ, జాతీయ రహ దారుల విభాగం ఉన్నతా ధికారులు, ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్కో ఈ ఈ శ్రీనివాస రావు, భూసేకరణ సెక్షన్ సూపరిం టెండెంట్ సుబ్బ రాజు రాజోలు, తాసిల్దార్ భాస్కరరావు మామిడి కుదురు ఉప తాసిల్దార్ అబ్రహం సంబంధిత మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది మరి యు భూములు కోల్పో తున్న రైతులు, యజమానులు పాల్గొన్నారు.

# సత్వర అనుమతులతోనే పారిశ్రామికాభివృద్ధి సాధ్యం

- పారిశ్రామిక సమగ్రాభివృద్ధిలో జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దిశగా వడివడిగా అడుగులేద్దాం
- తాజాగా 26 క్లెయిమ్‌లకు రూ. 3.48 కోట్ల ప్రోత్సాహకాలకు ఆమోదం
- డీఐఈపీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, ,(కింగ్ )

గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు సత్వర అనుమతులు జారీచేస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో అడుగులేద్దామని.. పారిశ్రామిక అభివృద్ధిలో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. పారిశ్రామిక అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు తదితరాలతో పాటు వివిధ పారిశ్రామిక చేయూత పథకాల అమలుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని.. ఆ వేగాన్ని సమన్వయ శాఖల అధికారులు అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో పెట్టుబడిదారులకు అవసరమైన సహాయసహకారాలను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర సాకారానికి పారిశ్రామిక అభివృద్ధి కీలకమని.. జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాలలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులకు / ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేయటం జరిగిందని, వాటన్నింటిని త్వరితగతిన పూర్తి చేసి పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలియచేసారు. వివిధ అనుమతులకు సంబంధించి సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వస్తున్న దరఖాస్తులను నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద 26 క్లెయిమ్‌లకు రూ. 3.48 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు తాజాగా కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత అనుకూలమైన వాతావరణం రాష్ట్రంలోనూ జిల్లాలోనూ ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆశయమైన "ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త "కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి.. దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. ప్రైవేట్ రంగంలో పారిశ్రామికవాడల అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక ప్రత్యేకమైన విధానాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆసక్తిగల పారిశ్రామికవేత్తలు ముందుకురావాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఏ పీ ఐ ఐ సి జోనల్ మేనేజర్ బాబ్జీ, వాసిరెడ్డి మురళీకృష్ణ (ఫ్యాప్సియా), కనకదుర్గ (అలెప్), ఎం.సుదర్శన్ (డీఐఏ), ఎల్‌డీఎం వెంకటసుబ్బయ్య, డ్రగ్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరామ్మూర్తి,డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, పీసీబీ తదితరులు హాజరయ్యారు.

# ఖరీఫ్‌కు మే 31 నుంచే సాగునీరు విడుదల



ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దశలవారీగా సాగు త్రాగు నీటి విడుదల

జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో నిర్ణయం

రైతులు ముందస్తుగా నాట్లు వేసుకోవాలి : మంత్రి కందుల దుర్గేష్

ప్రజా ప్రతినిధులు చేసిన సూచనలు పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక

రాజమహేంద్రవరం, ,(కింగ్ )

తూర్పు గోదావరి జిల్లాలో ఖరీఫ్ 2026 (ఫసలీ 1436) పంటలకు సాగునీరు అందించేందుకు మే 31 నుంచి ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని జిల్లా సాగునీటి సలహా మండలి (ఐ.ఏ.బి.) సమావేశంలో నిర్ణయించారు. కాలువల మరమ్మతుల పరిస్థితిని బట్టి దశలవారీగా నీటి విడుదల చేపట్టాలని తీర్మానించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలువల మరమ్మతులు కొనసాగుతున్న ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించి అవసరమైన మేరకు దశలవారీగా నీటి విడుదల చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు వర్షాలపై మాత్రమే ఆధారపడకుండా ముందస్తు నాట్లు వేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులపై ముందస్తు ప్రణాళిక నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించామన్నారు. అటు వంటి పరిస్థితులు ఎదురైనా రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన నీటి నిల్వలు, పంపిణీ విధానాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, ప్రధాన కాలువలు, ఉప కాలువల ద్వారా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

కొంతమంది ప్రజాప్రతినిధులు కాలువల మరమ్మతు పనులు పూర్తికాని నేపథ్యంలో నీటి విడుదలను కొంతకాలం వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని సమావేశం లో సూచించారు. దీనిపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్, గౌరవ ప్రజా ప్రతినిధులు చేసిన సూచనలు పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పనులు 15 రోజుల్లో పూర్తయ్యే అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని సూచించారు.

కాటన్ బ్యారేజీ పరిరక్షణకు భారీ నిధులు సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు..

ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ 175 గేట్ల మరమ్మతులు, బ్యారేజీ పరిరక్షణ చర్యల కోసం సుమారు రూ.148 కోట్ల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సమావేశం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపింది.

తదుపరి గోదావరి పరిరక్షణకు రూ.100 కోట్ల నిధులిచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సమావేశంలో ధన్యవాదాలు తీర్మానం చేయడం జరిగింది.

అదేవిధంగా గోదావరి నది పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల కోసంరాష్ట్ర ప్రభుత్వం చర్యలు రూ.100 కోట్ల నిధుల విడుదల చెయ్యడం పై సమావేశం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

గోదావరి నదీ పరిరక్షణ, పుష్కరాల దృష్ట్యా చేపట్టాల్సిన పనులు, మురుగునీటి శుద్ధి, కాలుష్య నియంత్రణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించామన్నారు.

ప్రజాప్రతినిధుల సూచనలకు ప్రాధాన్యం

సాగునీటి పనులు వేగవంతం చేయాలని సూచనలు చేయడం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నేపథ్యంలో కేంద్ర జలశక్తి మిషన్ ద్వారా ప్రతిపాదిత నిధులను ఒకే విడతలో విడుదల చేయించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.

రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కాలువల మరమ్మతు పనులు వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సాగునీటి సంఘాలకు మరింత బాధ్యతలు అప్పగించాలని కోరారు.

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాగునీటి విడుదల తేదీల నిర్ణయానికి ముందు ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్నారు.

మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీటి సలహా మండలి సమావేశాలను ముందస్తుగా నిర్వహించడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముసురుమిల్లి, భూపతిపాలెం, సూరంపాలెం ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సూరంపాలెం క్యాచ్‌మెంట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

అంతకు ముందు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన నియోజకవర్గ పరిధిలో ప్రతిపాదిత సాగునీటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఛైర్మన్ కు కోరారు.

ఇరిగేషన్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి కొరత తలెత్తే పరిస్థితి లేదని తెలిపారు. మే 31 నుంచి సాగునీటి విడుదలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు. అక్టోబర్ 31 వరకు సాగు నీటి, త్రాగునీటి అవసరాలు తీర్చే క్రమంలో చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. గౌరవ ప్రజా ప్రతినిధులుకు ఇటువంటి సమావేశాల వివరాలు ముందుగా తెలియ చేయడం జరుగుతుంది అని వెల్లడించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, జ్యోతుల నెహ్రూ, గోదావరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, సాగునీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్లు జి. శ్రీనివాసరావు, బి. యేసుబాబు, దేవప్రకాశ్, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఎన్.పి. రాజేశ్వరరావు, శ్రీనివాస్, వి.వి. రామకృష్ణ, కె. వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఇంజనీర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# జిల్లాలో రేషన్ కార్డు సభ్యుల ఈ-కేవైసీ 98.71 శాతం పూర్తి

### ఇంకా 23,434 కార్డు దారులు జూన్ 15 లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



రాజమహేంద్రవరం, ,(కింగ్ )

తూర్పు గోదావరి జిల్లాలో రేషన్ కార్డు సభ్యుల ఈ-కేవైసీ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 6 లక్షల 52 వేల రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 18 లక్షల 35 వేల మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. వారిలో 17 లక్షల 91 వేల మంది సభ్యులు ఇప్పటికే ఈ-కేవైసీ పూర్తి చేసుకున్నారని, ఇది మొత్తం లబ్ధిదారుల్లో 98.71 శాతమని వెల్లడించారు.

జిల్లాలో ఇంకా 23,434 రేషన్ కార్డు లకు సంబంధించిన సభ్యుల ఈ-కేవైసీ పూర్తి కావాల్సి ఉందన్నారు. వీరిలో రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో 13,107 , కొవ్వూరు డివిజన్ పరిధిలో 10,327 కార్డులకు చెందిన లబ్ధిదారుల ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉందని వివరించారు. జూన్ 15 లోగా ఈ కె వై సి పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

ఈ-కేవైసీ పూర్తి కాని వారి వివరాలు అందుబాటులోనే తహసిల్దార్ కార్యాలయంలో , రేషన్ దుకాణాలు, గ్రామ సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ-కేవైసీ పూర్తి చేయని సభ్యుల వివరాలు తహసీల్దార్లు, వీఆర్వోలు, రేషన్ డీలర్ల ఈపీడీఎస్ (వూణూ) లాగిన్లలో అందుబాటులో ఉన్నాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు సభ్యులు తమ ఈ-కేవైసీ స్థితిని వెంటనే తనిఖీ చేసుకుని, పూర్తి చేయని వారు ఆధార్ నంబర్‌తో సమీప ఫెయిర్ ప్రైస్ (ఎఫ్‌పీ) దుకాణంలో ఇ-పాస్ యంత్రం ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చన్నారు.


అదేవిధంగా స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు సచివాలయాల్లోని వీఆర్వోలను సంప్రదించి కూడా ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరంగా అందు కోవాలంటే రేషన్ కార్డు సభ్యులందరూ ఈ-కేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

పెండింగ్‌లో ఉన్న ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 100 శాతం ఈ-కేవైసీ పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని చెప్పారు.

# "ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు"

## ప్రధానోపాధ్యాయుడి కూరపాటి జగన్ మోహన్ రాజుకి నేడు ఘన సత్కారం

సిద్దిపేట,(కింగ్ )








విద్యారంగంలో ఆదర్శ ఉపాధ్యాయుడిగా " ఇంతింతై వటుడింతై"అన్న చందంగా ప్రత్యేక ఉపాధ్యాయుడి స్థాయి నుండి మొదలై గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడి స్థాయి వరకు అంచెలంచెలుగా వివిధ పదోన్నతులు పొంది సుమారు 37 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించి, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలలోను ఖమ్మం, సిద్దిపేట జిల్లాలలో వివిధ పట్టణ ప్రాంతాలలోను విశిష్టంగా పనిచేసి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి జిల్లా ఉత్తమ ఉ పాధ్యాయుడు గా....ప్రశంసలు ,మండల ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా ప్రశంసలు పొందిన కూరపాటి జగన్ మోహన్ రాజు గారు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపూర్ మండలం అక్బర్ పేట భూంపల్లి మండలం సిద్దిపేట జిల్లా లో సేవలందిస్తూ నేడు(31-05-2026) ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

మీ అంకితభావం, క్రమశిక్షణ, సేవా తపన మాకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయం.

మీ శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందాలతో, ప్రశాంతతతో నిండియుండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము. ఇట్లు భార్య కూరపాటి వెంకటరామలక్ష్మి

కుమారులు కూరపాటి పునీత్ ప్రశాంత్ కూరపాటి యశ్వంత్

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపూర్ లో సుమారు 3 సంవత్సరాలుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి ఈరోజు ఉద్యోగ విరమణ పొందుచున్న శ్రీ. కూరపాటి. జగన్ మోహన్ రాజు నుండి "పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు' స్వీకరిస్తున్న శ్రీ. లగిశెట్టి. లక్ష్మీ నరసింహులు.. పాఠశాల గణిత సహాయకులు.

# సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించడం అభినందనీయం.

## పదవి వీరమణ పొందిన పోలీసులను సన్మానించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

నంద్యాల ,(కింగ్ )

బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో, సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పనిచేసి పోలీసు సిబ్బంది పదవివీరమణ పొందడం అభినందనీయమని, మీ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ తెలిపారు. నంద్యాల జిల్లాలో రిటైర్మెంట్ కాబడిన పోలీసులకు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

పదవి విరమణ పొందిన వారి వివరాలు

1) వెంకట కృష్ణారెడ్డి. ఏ ఏ ఓ పరిపాలన విభాగం నంద్యాల జిల్లా

1986లో జిఆర్పి గుంతకల్ నందు జూనియర్ అసిస్టెంట్గా నియామకం పొంది 2008లో సీనియర్ అసిస్టెంట్ గా,2018లో ఆఫీస్ సూపరింటెండెంట్ గా, 2025లో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడం జరిగింది. ఏప్రిల్ 10. 2025 సంవత్సరంలో నంద్యాల జిల్లాకు బదిలీ కావడం జరిగింది. వెంకట కృష్ణారెడ్డి 40 సంవత్సరాల నాలుగు నెలల 29 రోజులు పోలీసు శాఖకు సేవలందించడం జరిగింది.

2) సలాం ఖాన్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నంద్యాల ట్రాఫిక్.

1987వ సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్ గా నియామకం పొంది ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో పనిచేయడం జరిగింది.2010 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2014వ సంవత్సరంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా, 2022లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందడం జరిగింది. సలాం ఖాన్ గారు సుమారు 39 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలు అందించడం జరిగింది.

3). మాణిక్యమ్మ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నంద్యాల తాలూకా.

1991 వ సంవత్సరంలో కానిస్టేబుల్ గా నియామకం పొంది ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించడం జరిగింది. 2013 వ సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2019 సంవత్సరంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందడం జరిగింది.మాణిక్యమ్మ గారు సుమారు 33 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలందించడం జరిగింది.

4). నారాయణ ఏ .ఆర్

హెడ్ కానిస్టేబుల్ నంద్యాల జిల్లా.




1990 సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా నియామకం పొంది 200012లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందడం జరిగింది. నారాయణ గారు సుమారు 36 సంవత్సరాలు పోలీస్ శాఖకు సేవలందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు.

మీరు సుదీర్ఘకాలం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పోలీసు శాఖకు సేవలందించడం ఎంతో గర్వంగా ఉందని,మీరందరూ పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు.

పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

అడిషనల్ ఎస్పీ అడ్మిన్ చీ. యుగంధర్ బాబు గారు మాట్లాడుతూ మీరు పోలీసు శాఖలో నియామకం పొందినప్పటి నుండి ఇంతవరకు మంచి ఆరోగ్యంతో పోలీస్ శాఖకు సుదీర్ఘకాలం సేవలు అందించడం అభినందనీయం అన్నారు. మీ ముందున్న కాలంలో కూడా కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి గారు, జిల్లా సాయుధ బలగాల డీఎస్పీ శ్రీనివాస్ గారు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా గారు, సూర్యమౌళి గారు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్ బాబు గారు ూ× లు పాల్గొన్నారు.

# జిల్లాలో కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కాలుష్య ప్రభావంతో వేలాదిమంది రోగాల బారిన పడుతున్నారు**

**పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ' మన భవిష్యత్తు కూడా**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం,(కింగ్ )



జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్య నియంత్రణపై అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ చాంబర్లో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె జిల్లాలో ఆక్వా కల్చర్ నీటి విడుదల, దాని వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యలు, ప్రజారోగ్యంపై పడుతున్న ప్రభావాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఆక్వా చెరువుల నుండి విడుదలయ్యే వ్యర్థ జలాలను డ్రైన్లు, కాలువలు, సహజ నీటి వనరులలోకి వదిలివేయకుండా నిరంతర నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎవరైనా కాలుష్యానికి కారణమైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని రొయ్యల ఫీలింగ్ షెడ్లు, ఆక్వా యూనిట్లను ప్రత్యేకంగా తనిఖీ చేసి, వ్యర్థ జలాలను శుద్ధి చేసి విడుదల చేస్తున్నారా లేదా నేరుగా వదులుతున్నారా అనే అంశాలను పరిశీలించాలని సూచించారు. త్రాగునీటి వనరులలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్వా వ్యర్థాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కాలుష్య ప్రభావంతో ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని పేర్కొన్న కలెక్టర్, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చెరువులు పట్టుబడి అనంతరం నీటిని ఎక్కడ విడుదల చేస్తున్నారో గుర్తించి, ఆ నీటి నాణ్యతను ప్రయోగశాల పరీక్షలకు పంపించాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం జూన్ 5న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన గోడపత్రికను, పర్యావరణ హిత జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.






"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."